www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
అక్టోబర్-15-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 285
పేజీలు : 5

# పన్ను వసూళ్లపై సైబరాబాద్ కమిషనర్ సీరియస్

- నిర్లక్ష్యం చేస్తే సస్పెన్షన్ తప్పదంటూ హెచ్చరిక "
- 'సిరి న్యూస్' కథనంతో కదిలిన అధికార యంత్రం
- డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం
- నిర్దేశిత టార్గెట్ వంద శాతం రీచ్ కావాల్సిందేనని ఆదేశం
- బాధ్యత వహించని సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరిక

క్షేత్రస్థాయిలో వేగవంతమైన వసూళ్లకు రంగం సిద్ధం




2



# రంగుల రుచి..కానరాని శుచి !

- రోగాలకు నిలయాలుగా దాబాలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు
- నాణ్యత డొల్లతో ప్రజారోగ్యంతో చెలగాటం
- పట్టించుకోనే అధికారులెవరు?
- అపరిశుభ్ర వాతావరణంలో ఆహార తయారీపై ఆందోళన
- నాసిరకం పదార్థాలు, నిల్వ మాంసం వినియోగంపై ఆరోపణలు
- గుమ్మడిదల, బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి..
- నర్సాపూర్ ప్రాంతంలో ఫుడ్ పాయిజన్ తో పలువురికి అస్వస్థత

4

గుమ్మడిదల, (సిరి న్యూస్): రుచికరమైన ఆహారం కోసం బయటకు వెళ్తున్న ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందుతోందా? అన్న ప్రశ్న ఇప్పుడు గుమ్మడిదల పరిసర ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారుతోంది. నర్సాపూర్ పట్టణ ప్రాంతంలో ఒక హోటల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా పలువురు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఇదేవిధంగా గుమ్మడిదల పారిశ్రామిక వాడ ప్రాంతంలో డాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఓటర్లలో కొనసాగుతున్న తీరుపై అధికారుల పర్యవేక్షణ కొరవబడిన చెప్పవచ్చు. సాయంత్రం వేళల్లో కుటుంబ సభ్యులతో కలిసి డాబాలకు, హోటళ్లకు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలకు వెళ్లి ఆహారం తీసుకునే వారి సంఖ్య పెరుగుతున్నప్పటికీ, ఆయా కేంద్రాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వంటగదుల పరిశుభ్రత, మాంసం నిల్వ, వంట నూనె వినియోగంపై తగిన పర్యవేక్షణ ఉందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధితో గుమ్మడిదల తో పాటు బొంతపల్లి, అన్నారం పారిశ్రామిక ప్రాంతాల్లో ఉన్న దాబాలతో పాటు ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, మిర్చి బండ్లు, పానీ పూరి ఇతర చిరుతిళ్ల దుకాణాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

(ఇందిర)




3

# సమాచార హక్కు చట్టం
# ఏదీ జవాబుదారీతనం!

- సమాచారం అడిగితే అధికారుల దాటవేత
- కార్యాలయాల చుట్టూ తిప్పుతూ వేధింపులు
- మెదక్ జిల్లాలో ఆర్టీఐ అమలుపై నీలినీడలు
- 30 రోజుల గడువు ముగిసినా అందని సమాధానాలు
- అసంపూర్ణ సమాచారం, తప్పుడు వివరాలతో దరఖాస్తుదారులకు బురిడీ
- సెక్షన్ 20 ప్రకారం బాధ్యులైన పీఐవోలపై రూ.25వేల జరిమానా విధించాలి
- దరఖాస్తుదారులను వేధించడం ఆపాలని ఆర్టీఐ సంఘాల హెచ్చరిక

పారదర్శకతకు తూట్లు.. కాగితాలకే పరిమితమైన చట్టం

# 'స్మార్ట్'గా బాల్యం బందీ!

స్మార్ట్‌ఫోన్ల వ్యసనంలో చిక్కుకుపోతున్నచిన్నారుల



## ఆటపాటల స్థానంలో స్క్రీన్ కు బానిసత్వం

## రీల్స్ మాయలో కరిగిపోతున్న సృజనాత్మకత

- రేపటి తరం మానసిక సంక్షోభంలో పడకముందే మేల్కొనాలి
- అంతులేని రీల్స్ స్క్రోలింగ్‌తో క్షీణిస్తున్న ఏకాగ్రత, సహనం
- షాకింగ్ కంటెంట్, అసహజ ప్రవర్తనలకే అలవాటుపడుతున్న మెదడు
- సామాజిక మాధ్యమాల మాయతో పెరుగుతున్న ఒంటరితనం
- నిశ్శబ్ద గురువులా పిల్లల ఆలోచనలను శాసిస్తున్న అల్గారిథమ్స్
- ప్రేమతో కూడిన నిరంతర పర్యవేక్షణే శ్రీరామరక్ష
- పాఠశాలల్లో డిజిటల్ అక్షరాస్యత, భావోద్వేగ విద్య తప్పనిసరి



5

# పన్ను వసూళ్లపై సైబరాబాద్ కమిషనర్ సీరియస్

- నిర్లక్ష్యం చేస్తే సస్పెన్షన్ తప్పదంటూ హెచ్చరిక"
- 'సిరి న్యూస్' కథనంతో కదిలిన అధికార యంత్రం
- డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం
- నిర్దేశిత టార్గెట్ వంద శాతం రీచ్ కావాల్సిందేనని ఆదేశం
- బాధ్యత వహించని సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవంటూ హెచ్చరిక
- క్షేత్రస్థాయిలో వేగవంతమైన వసూళ్లకు రంగం సిద్ధం




**అమీన్పూర్, అక్టోబర్ 14 (సిరి న్యూస్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్ల అంశంపై కమిషనర్ సీరియస్ అయిన నేపథ్యంలో.. అధికార యంత్రంలో వేగంగా కదలిక వచ్చింది. సైబరాబాద్ సీఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ పర్యవేక్షణలో సర్కిల్-47 కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, ఏఎంసీలు, బిల్ కలెక్టర్లతో ఒక అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో పన్ను వసూళ్లలో నెలకొన్న అలసత్వంపై 'సిరి న్యూస్' ప్రచురించిన కథనంతో అప్రమత్తమైన అధికార యంత్రం.. తక్షణమే రంగంలోకి దిగి సమీక్షలు ప్రారంభించడం గమనార్హం. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ అధికారులతో క్షేత్రస్థాయి పరిస్థితిపై సుదీర్ఘంగా సమీక్ష జరిపారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ఆస్తి పన్ను వసూలు చేయడంలో ఎలాంటి ఉపేక్ష వహించవద్దని ఆయన స్పష్టం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించే ఏ స్థాయి సిబ్బందిపైనైనా ఉపేక్షించేది లేదని, సస్పెన్షన్ చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ప్రతి బిల్ కలెక్టర్ తమకు కేటాయించిన డివిజన్ పరిధిలో వందశాతం పన్ను వసూళ్లు సాధించాలని స్పష్టం చేశారు.పరిశ్రమలపై ప్రత్యేక నిఘా అమీన్పూర్ పరిధిలోని బొల్లారం ప్రాంతంలో ఉన్న బకాయిదారులపై, ముఖ్యంగా భారీగా పన్నులు చెల్లించాల్సిన పరిశ్రమలు, వ్యాపార, నివాస సముదాయాల యాజమాన్యాలపై నిత్యం ఫోకస్ పెట్టాలని డీసీ ఆదేశించారు. బకాయి ఉన్న సంస్థలకు తక్షణమే నోటీసులు అందజేసి, వసూళ్ల ప్రక్రియను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. పన్ను పెంపు మరియు వసూళ్ల విషయంలో ఏఎంసీలు మరింత చురుకుగా పనిచేసి ఫలితాలు సాధించాలని నిర్దేశించారు. ఈ అత్యవసర సమావేశంలో సంబంధిత మున్సిపల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం.. కమనీయం

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



- గోవింద నామస్మరణల మధ్య
- వైభవంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం
- బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారి కళ్యాణం
- భారీగా తరలివచ్చిన భక్తులు



**గుమ్మడిదల, అక్టోబర్ 14 (సిరి న్యూస్):** గోవింద నామస్మరణలు.. వేద పండితుల మంత్రోచ్ఛరణలు.. భక్తుల జయజయధ్వానాల మధ్య గుమ్మడిదలలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో కొలువుదీరిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన కళ్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణోత్సవాన్ని ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు నరసింహాచార్యులు, రంగనాథాచార్యుల నేతృత్వంలో వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద మంత్రాల నడుమ స్వామివారి కల్యాణ ఘట్టం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కల్యాణోత్సవం సందర్భంగా ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణలతో మార్మోగాయి. స్వామివారి కల్యాణాన్ని దర్శించుకునేందుకు గుమ్మడిదలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కల్యాణోత్సవం సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు భజనలు, గోవింద నామస్మరణలతో స్వామివారిని కీర్తించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### అన్నదాన కార్యక్రమం

కళ్యాణం తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో వ్యవహరించారు. ప్రతి సంవత్సరం దసరా పండుగకు ముందు నిర్వహించే శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో కల్యాణోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.



ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించడం, అవినీతిని అరికట్టి అధికారులలో ప్రజలకు జవాబుదారీ తనం పెంచే లక్ష్యంతో అమల్లోకి వచ్చిన చారిత్రక సమాచార హక్కు చట్టం-2005 మెదక్ జిల్లాలో తీవ్ర నిరాదరణకు గురవుతోంది. ప్రజాధనం ఏ విధంగా ఖర్చవుతోంది? సంక్షేమ పథకాలు ఎలా అమలవుతున్నాయి? కాంట్రాక్టర్లకు బిల్లులు ఏ ప్రాతిపదికన చెల్లిస్తున్నారు? అనే కీలక వివరాలను తెలుసుకునే రాజ్యాంగబద్ధమైన హక్కును ఈ చట్టం సామాన్య పౌరుడికి కల్పించింది. అయితే మెదక్ జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్న పౌరులకు నిర్ణీత గడువులో సరైన సమాచారం ఇవ్వకపోవడం, అడిగిన ప్రశ్నలను దాటవేయడం, దరఖాస్తులను కార్యాలయాల మధ్య అనవసరంగా బదిలీ చేస్తూ కాలయాపన చేస్తుండటం వల్ల చట్టం ఉద్దేశమే నీరుగారిపోతోందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

మెదక్, సిరి న్యూస్




# సమాచార హక్కు చట్టం
# ఏదీ జవాబుదారీతనం!

- సమాచారం అడిగితే అధికారుల దాటవేత
- కార్యాలయాల చుట్టూ తిప్పుతూ వేధింపులు
- మెదక్ జిల్లాలో ఆర్టీఐ అమలుపై నీలినీడలు
- 30 రోజుల గడువు ముగిసినా అందని సమాధానాలు
- అసంపూర్ణ సమాచారం, తప్పుడు వివరాలతో దరఖాస్తుదారులకు బురిడీ
- ప్రజాధనం ఖర్చు వివరాలు అడిగితే అధికారుల్లో మొదలవుతున్న గుబులు
- అప్పీళ్లకు వెళ్లలేక నిరుత్సాహానికి గురవుతున్న సామాన్య పౌరులు
- సెక్షన్ 20 ప్రకారం బాధ్యులైన పీఐవోలపై రూ.25వేల జరిమానా విధించాలి
- దరఖాస్తుదారులను వేధించడం ఆపాలని ఆర్టీఐ సంఘాల హెచ్చరిక

## పారదర్శకతకు తూట్లు.. కాగితాలకే పరిమితమైన చట్టం

### కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించాలి

మెదక్ జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు చట్టానికి లోబడి పనిచేసేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రతినెలా ప్రజావాణి తరహాలోనే ఆర్టీఐ పెండింగ్ దరఖాస్తులపై మండల, డివిజన్ స్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించాలి. ఉద్దేశపూర్వకంగా సమాచారాన్ని నిరాకరించే, తప్పుడు పత్రాలు ఇచ్చే అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి బాధ్యులను చేయాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచారం పొందడం ప్రజల హక్కు అని, ప్రభుత్వ పనుల్లో పారదర్శకత కల్పించడం అధికారుల బాధ్యత అని గుర్తించి చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని జిల్లా పౌర సమాజం డిమాండ్ చేస్తోంది.

### గడువు దాటినా సమాధానం శూన్యం

సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 7(1) నిబంధనల ప్రకారం దరఖాస్తు అందిన 30 రోజుల్లోగా సంబంధిత ప్రజా సమాచార అధికారి (పీఐవో) పూర్తిస్థాయి సమాచారాన్ని దరఖాస్తుదారునికి లిఖిత పూర్వకంగా అందించాలి. ఒకవేళ అది వ్యక్తి జీవించే హక్కు లేదా స్వేచ్ఛకు సంబంధించినదైతే 48 గంటల్లోనే సమర్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ సమాచారం వేరే విభాగానికి చెందినదైతే సెక్షన్ 6(3) ప్రకారం కేవలం ఐదు రోజుల్లోనే సంబంధిత కార్యాలయానికి బదిలీ చేయాలి. కానీ జిల్లాలోని పంచాయతీ, రెవెన్యూ, మున్సిపల్, విద్యా శాఖల అధికారులు ఈ చట్టబద్ధమైన గడువులను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. నెలలు గడుస్తున్నా సమాధానం ఇవ్వకపోగా, ప్రశ్నించిన దరఖాస్తుదారులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని భయభ్రాంతులకు గురిచేసే ధోరణి పెరుగుతోంది.

### ఖర్చుల లెక్కలు అడిగితే అధికారుల్లో దడ

గ్రామ పంచాయతీల నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల వినియోగంపై సమాచారం కోరితే అధికారులు ఉద్దేశ పూర్వకంగా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రహదారుల నిర్మాణం, డ్రైనేజీ పనుల నాణ్యత తనిఖీ నివేదికలు, కాంట్రాక్టర్లకు చెల్లించిన బిల్లుల ఎంబీ రికార్డులు, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక జాబితాలు బయటకు వస్తే తమ అక్రమాలు ఎక్కడ బట్టబయలవుతాయోనన్న భయంతో అధికారులు ఫైళ్లను తొక్కిపెడుతున్నారు. పాత రికార్డులు లేవని, కార్యాలయంలో సిబ్బంది కొరత ఉందని కుంటిసాకులు చెబుతూ ప్రజాస్వామ్యం కల్పించిన సమాచార హక్కును అపహాస్యం చేస్తున్నారు.

### అప్పీళ్ల ప్రక్రియలో సామాన్యుడికి తప్పని ప్రయాస

నిర్ణీత 30 రోజుల్లో సమాచారం రాకపోతే సెక్షన్ 19 ప్రకారం మొదటి అప్పీలేట్ అధికారిని, అక్కడ కూడా న్యాయం జరగకపోతే హైదరాబాద్‌లోని రాష్ట్ర సమాచార కమిషన్‌ను ఆశ్రయించే వెసులుబాటు ఉంది. అయితే గ్రామీణ ప్రాంతాల దరఖాస్తుదారులకు అప్పీల్ ప్రక్రియపై పూర్తి అవగాహన లేకపోవడం, హైదరాబాద్‌కు తిరిగే ఆర్థిక స్తోమత లేకపోవడాన్ని కొందరు అవినీతి అధికారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. పనులను మానుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగలేక ఎంతోమంది సామాన్యులు మధ్యలోనే దరఖాస్తులను వదిలేసి నిరాశకు గురవుతున్నారు. అధికారుల ఈ దాటవేత ధోరణి వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తోంది.






### సెక్షన్ 20 ప్రకారం కఠిన జరిమానాలు విధించాలి: అంజగౌడ్

సమాచార హక్కు చట్టాన్ని ప్రభుత్వ అధికారులు చిత్తశుద్ధితో అమలు చేయాలని మెదక్ జిల్లా ఆర్టీఐ చట్టం అధ్యక్షుడు అక్కంగారి అంజగౌడ్ డిమాండ్ చేశారు. దరఖాస్తులను నిర్లక్ష్యం చేసే అధికారులపై సెక్షన్ 20 ప్రకారం రోజుకు రూ.250 చొప్పున గరిష్ఠంగా రూ.25వేల వరకు జరిమానా విధించడంతో పాటు, వారిపై సర్వీస్ నిబంధనల ప్రకారం శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలకు సిఫారసు చేయాలని కమిషన్‌ను కోరారు. చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం స్వచ్ఛందంగా తమ ఆదాయ వ్యయాలు, విధులు, పథకాల వివరాలను నోటీసు బోర్డులు, వెబ్‌సైట్లలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని, దరఖాస్తు స్వీకరణకు పక్కాగా రసీదు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు.



రుచికరమైన ఆహారం కోసం బయటకు వెళ్తున్న ప్రజలకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందుతోందా? అన్న ప్రశ్న ఇప్పుడు గుమ్మడిదల పరిసర ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారుతోంది. నర్సాపూర్ పట్టణ ప్రాంతంలో ఒక హోటల్లో ఫుడ్ పాయిజన్ కారణంగా పలువురు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఇదేవిధంగా గుమ్మడిదల పారిశ్రామికవాడ ప్రాంతంలో దాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఓటర్లలో కొనసాగుతున్న తీరుపై అధికారుల పర్యవేక్షణ కొరవబడిన చెప్పవచ్చు. సాయంత్రం వేళల్లో కుటుంబ సభ్యులతో కలిసి దాబాలకు, హోటళ్లకు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలకు వెళ్లి ఆహారం తీసుకునే వారి సంఖ్య పెరుగుతున్నప్పటికీ, ఆయా కేంద్రాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వంటగదుల పరిశుభ్రత, మాంసం నిల్వ, వంట నూనె వినియోగంపై తగిన పర్యవేక్షణ ఉందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధితో గుమ్మడిదలతో పాటు బొంతపల్లి, అన్నారం పారిశ్రామిక ప్రాంతాల్లో ఉన్న దాబాలతో పాటు ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, మిర్చి బండ్లు, పానీ పూరి ఇతర చిరుతిళ్ల దుకాణాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

(ఇందిర)
గుమ్మడిదల, (సిరి న్యూస్):

# రంగుల రుచి..కానరాని శుచి !

- రోగాలకు నిలయాలుగా దాబాలు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు
- నాణ్యత డొల్లతో ప్రజారోగ్యంతో చెలగాటం
- పట్టించుకోనే అధికారులెవరు?
- అపరిశుభ్ర వాతావరణంలో ఆహార తయారీపై ఆందోళన
- నాసిరకం పదార్థాలు, నిల్వ మాంసం వినియోగంపై ఆరోపణలు
- గుమ్మడిదల, బొంతపల్లి పారిశ్రామిక ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాలని ప్రజల విజ్ఞప్తి..
- నర్సాపూర్ ప్రాంతంలో ఫుడ్ పాయిజన్ తో పలువురికి అస్వస్థత

## మున్సిపల్, ఆహార భద్రత అధికారుల స్పందన ఏది?

గుమ్మడిదల ప్రాంతం గతంలో గ్రామపంచాయతీ పరిధిలో ఉండగా, ప్రస్తుతం మున్సిపాలిటీగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో పట్టణ పరిధిలోని ఆహార విక్రయ కేంద్రాలపై పర్యవేక్షణ కూడా సమర్థంగా ఉండాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గతంలో తనిఖీలు, చర్యలు సక్రమంగా జరగలేదనే విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అవసరం ఉంది. మున్సిపల్ అధికారులు, ఆహార భద్రత శాఖ అధికారులు సమన్వయంతో గుమ్మడిదలతోపాటు బొంతపల్లి ప్రాంతాల్లోని ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, మిర్చి దుకాణాలు, ఇతర ఆహార విక్రయ కేంద్రాలను తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. వంటగదుల పరిశుభ్రత, మాంసం నిల్వ విధానం, నూనె వినియోగం, తాగునీటి నాణ్యత, ఆహార పదార్థాల భద్రతను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు అనారోగ్యానికి గురైన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే అప్రమత్తమై ప్రమాదాలను నివారించడం అధికారుల బాధ్యత. తనిఖీలను కేవలం నామమాత్రంగా నిర్వహించకుండా, నిరంతర పర్యవేక్షణ చేపట్టి ప్రజలకు సురక్షితమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో మున్సిపల్ శాఖ, ఆహార భద్రత శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే.

## పెరుగుతున్న కేంద్రాలు.. కనిపించని పరిశుభ్రత

ప్రతిరోజూ సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు డాబాలు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు రద్దీగా కనిపిస్తున్నాయి. కార్మికులు, ఉద్యోగులు, యువతతో పాటు కుటుంబాలు కూడా ఈ కేంద్రాలపై ఆధారపడుతున్నారు. అయితే కొన్ని చోట్ల ఆహార పదార్థాల తయారీకి ఉపయోగించే ప్రదేశాలు, వంట సామగ్రి, పరిసరాల పరిశుభ్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆహారాన్ని తయారు చేసే ప్రాంతాల్లో శుభ్రత, పదార్థాల నిల్వ విధానం, వంట చేసేవారు పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలను క్రమం తప్పకుండా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఆహారం రుచిగా ఉంటే సరిపోదు అది ఆరోగ్యానికి హాని కలిగించనిదిగా ఉండాలి. నాణ్యత లేని ముడి పదార్థాలు, కలుషిత నీరు, సరిగా నిల్వ చేయని ఆహార పదార్థాలు వినియోగిస్తే ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, ఇప్పటికే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారి విషయంలో మరింత జాగ్రత్త అవసరం. అందువల్ల ఆహార నాణ్యతపై రాజీ పడకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉంది.

## ఫ్రిజ్‌లో నిల్వ చేసిన మాంసంతో వంటకాలు..

డాబాలు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో చికెన్, ఇతర మాంసాహార పదార్థాలను ఎలా నిల్వ చేస్తున్నారు? వాటి తాజాదనాన్ని ఎలా నిర్ధారిస్తున్నారు? అనే అంశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సరైన ఉష్ణోగ్రతల్లో నిల్వ చేయని మాంసం, ఎక్కువసేపు బయట ఉంచిన ఆహార పదార్థాలు కలుషితమయ్యే అవకాశం ఉంది. అదే విధంగా ఒకసారి వంటకు వినియోగించిన నూనెను పదేపదే ఉపయోగించడం వల్ల ఆహార నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. వంటగదుల్లో అపరిశుభ్రత, వ్యర్థాల పేరుకుపోవడం, ఈగలు, ఇతర కీటకాల బెడద వంటి సమస్యలు ఉంటే అవి ఆహార భద్రతకు ముప్పుగా మారవచ్చు. అయితే ఏయే కేంద్రాల్లో నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నది అధికారుల తనిఖీల ద్వారా నిర్ధారించాల్సి ఉంది. ఆరోపణలకే పరిమితం కాకుండా వాస్తవ పరిస్థితులను పరిశీలించి, తప్పులు గుర్తిస్తే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వ్యాపారమే లక్ష్యమా.. ఆరోగ్యం పట్టదా?

గుమ్మడిదల పారిశ్రామికవాడ ప్రాంతంలో ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొని డాబాలు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలకు వచ్చే వినియోగదారులు ఆహారం తయారయ్యే విధానాన్ని, ఉపయోగిస్తున్న ముడి పదార్థాల నాణ్యతను ప్రతిసారీ పరిశీలించే అవకాశం ఉండదు. నిర్వాహకులపై నమ్మకంతోనే డబ్బులు చెల్లించి ఆహారం తీసుకుంటారు. అలాంటి పరిస్థితుల్లో వినియోగదారులకు సురక్షితమైన ఆహారం అందించడం వ్యాపార నిర్వాహకుల కనీస బాధ్యత. ఆహారం తయారీకి ఉపయోగించే పదార్థాల నాణ్యత, నిల్వ గడువు, వంటగదుల పరిశుభ్రత, తాగునీటి భద్రత, వ్యర్థాల తొలగింపు వంటి అంశాలను నిర్లక్ష్యం చేయకూడదు.



స్మార్ట్‌ఫోన్ల వ్యసనంలో చిక్కుకుపోతున్న చిన్నారుల

# 'స్మార్ట్'గా బాల్యం బందీ!



## ఆటపాటల స్థానంలో స్క్రీన్ కు బానిసత్వం

## రీల్స్ మాయలో కరిగిపోతున్న సృజనాత్మకత

- రేపటి తరం మానసిక సంక్షోభంలో పడకముందే మేల్కొనాలి
- అంతులేని రీల్స్ స్క్రోలింగ్‌తో క్షీణిస్తున్న ఏకాగ్రత, సహనం
- షాకింగ్ కంటెంట్, అసహజ ప్రవర్తనలకే అలవాటుపడుతున్న మెదడు
- సామాజిక మాధ్యమాల మాయతో పెరుగుతున్న ఒంటరితనం
- నిశ్శబ్ద గురువులా పిల్లల ఆలోచనలను శాసిస్తున్న అల్గారిథమ్స్
- ప్రేమతో కూడిన నిరంతర పర్యవేక్షణే శ్రీరామరక్ష
- పాఠశాలల్లో డిజిటల్ అక్షరాస్యత, భావోద్వేగ విద్య తప్పనిసరి

(కొత్త గంగాధర్)
(వెల్దుర్తి-సిరి న్యూస్) :

**ఒకప్పుడు పద్నాలుగేళ్ల లోపు చిన్నారుల ప్రపంచం బడి పుస్తకాలు, ఆటస్థలాలు, తోటి స్నేహితుల కేరింతలు, భవిష్యత్ కలలతో ఆహ్లాద కరంగా సాగిపోయేది. కానీ ఆధునిక యుగంలో ఆ అమూల్యమైన బాల్యం కాస్తా స్మార్ట్‌ఫోన్ నాలుగు అంగుళాల డిజిటల్ స్క్రీన్‌కే పరిమితమై బందీగా మారుతోంది. చేతిలో ఇమిడిపోయే ఫోన్ ప్రపంచ జ్ఞానాన్ని అందించే అద్భుత సాధనమే అయినప్పటికీ, సరైన నియంత్రణ లేకపోతే లేత మనసులను చిదిమేసే ప్రమాదకర విషవలయంగా రూపాంతరం చెందుతోంది. ఆన్‌లైన్ తరగతుల అవసరం పేరిట మొదలైన ఈ అలవాటు, నేడు చిన్నారులను ఒక వ్యసనంలా చుట్టుముట్టి వారి ఆలోచనా పరిధిని శాసిస్తోంది.**

### రీల్స్ మాయలో ఏకాగ్రత గల్లంతు..

సోషల్ మీడియా వేదికలు పిల్లల విజ్ఞానం కోసం కాకుండా, వారి సమయాన్ని నిరంతరం స్క్రీన్‌కే కట్టిపడేసే వాణిజ్య సూత్రాలతో పనిచేస్తున్నాయి. కొన్ని సెకన్ల నిడివి ఉండే షార్ట్స్, రీల్స్ నిరంతరం పైకి స్క్రోల్ చేస్తుంటే మెదడులో విడుదలయ్యే డోపమైన్ వారిని మరింత కావాలి అనే డిజిటల్ బానిసత్వంలోకి నెడుతోంది. షాక్ కలిగించే విన్యాసాలు, అశ్లీలత, విపరీత చేష్టలు మాత్రమే ఎక్కువ దృష్టిని ఆకర్షిస్తుం డటంతో అల్గారిథమ్స్ అలాంటి కంటెంట్‌నే పదేపదే చిన్నారుల ముందు ఉంచుతున్నాయి. తక్షణ ఆనందాన్ని ఇచ్చే ఈ వీడియోల కారణంగా పిల్లల్లో పుస్తకాలు చదివే ఓపిక, సమ స్యలను లోతుగా పరిష్కరించే సహనం, సుదీర్ఘ సమయం ఒకే అంశంపై నిలకడగా ఉండే ఏకాగ్రత పూర్తిగా నశిస్తున్నాయి.





### అంతర్గతంగా కుంగిపోతున్న నవతరం..

సామాజిక మాధ్యమాలు సృష్టించే వర్చువల్ ప్రపంచం పిల్లల మనస్తత్వాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. డిజిటల్ తెరపై ఇతరుల కృత్రిమ లైఫ్ స్టైల్‌ను చూస్తూ పిల్లలు తమను తాము పోల్చుకోవడం మొదలుపెడుతున్నారు. వారికి ఉన్న గుర్తింపు, ఆకర్షణ నాకు ఎందుకు లేదు? అనే అభద్రతా భావం వారి లేత హృదయాల్లో వేళ్లూనుకుంటోంది. పైకి నవ్వుతూ కనిపించినా లోలోపల తీవ్రమైన న్యూన తాభావం, ఆందోళన, ఒంటరితనంతో కునారిల్లుతు న్నారు. ఏది మంచి, ఏది చెడు అని నిర్ణయించుకునే విచక్షణా జ్ఞానం ఎదగకముందే స్క్రీన్‌పై కనిపించే హింస, అసహజ ప్రవర్తనలను సాధారణమైనవిగా భావిస్తూ అనుకరిస్తుండటం వారి వ్యక్తిత్వాన్ని శాశ్వతంగా దెబ్బతీస్తోంది.



### తగ్గిపోతున్న కుటుంబ సంభాషణలు...

ఉరుకుల పరుగుల జీవనశైలిలో తల్లిదండ్రులు పిల్లలతో గడిపే సమయం రోజుకు కొన్ని నిమిషాలకు పరిమితమవుతుండగా, స్మార్ట్‌ఫోన్ మాత్రం గంటల తరబడి వారి పక్కనే ఉంటోంది. ఈ అసమాన పోటీలో చరవాణే చిన్నారులకు నిశ్శబ్ద గురువుగా మారిపో తోంది. పిల్లల చేతికి ఖరీదైన ఫోన్లను కొనిచ్చి చేతులు దులుపుకుంటున్న పెద్దలు, ఆ డిజిటల్ ప్రపంచంలో ఎలా అడుగులు వేయాలో నేర్పించడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. పిల్లలపై ఆగ్రహం వ్యక్తం చేయడం, వారిని భయపెట్టడం ద్వారా సమస్య పరిష్కారం కాదని, అసలు వారు ఆ కంటెంట్‌కు ఎందుకు ఆకర్షితులవుతున్నారో ఆత్మీయంగా మాట్లాడి తెలుసుకోవాల్సిన గురుతర బాధ్యత తల్లిదండ్రులపైనే ఉంది.

### ప్రభుత్వాల కఠిన నియంత్రణ అవసరం..

ఈ ముప్పును కేవలం ఒక్క కుటుంబ సమస్యగా చూడకుండా సామాజిక విపత్తుగా పరిగణించాలి. పాఠశాల స్థాయి నుంచే పాఠ్యాంశాలతో పాటు డిజిటల్ అక్షరాస్యత, స్క్రీన్ టైమ్ నియంత్రణ, భావోద్వేగ సమతుల్యతను నేర్పించే విద్యను బోధించాలి. అలాగే ప్రభుత్వాలు పాలసీ స్థాయిలో జోక్యం చేసుకుని టెక్నాలజీ కంపెనీలపై కఠిన నిబంధ నలు విధించాలి. మైనర్ల రక్షణ కోసం పకడ్బందీ వయస్సు ధ్రువీకరణ విధానాలను అమలు చేయడంతో పాటు, పిల్లలను లక్ష్యంగా చేసుకునే హానికరమైన కంటెంట్‌ను తొలగించే చట్టపరమైన నిబంధనలను పటిష్టం చేయాలి.మేల్కొనకుంటే మానసిక సంక్షోభమే ఇక్కడ అసలు సమస్య అమాయక పిల్లలది కాదు.. నియంత్రణ లేని డిజిటల్ ప్రపంచం, మార్గద ర్శనం చేయని పెద్దల నిర్లక్ష్యమే అసలైన కారణం. ప్రస్తుతం మనం తీసుకునే దిద్దుబాటు చర్యలే రేపటి సమాజ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. పిల్లలు ఎంత సమయం ఫోన్‌లో గడుపుతున్నారనే స్క్రీన్ టైమ్ కంటే, వారు అందులో ఏం చూస్తున్నారనే కంటెంట్ పై కుటుంబాలు గట్టి నిఘా ఉంచాలి. ఇప్పుడే మేల్కొని చిన్నారులను స్మార్ట్‌ఫోన్ చెర నుంచి విముక్తులను చేసి నిజమైన మానవీయ బంధాలు, ఆటపాటల వైపు నడి పించకపోతే, భవిష్యత్తులో తీవ్రమైన మానసిక రోగుల తరాన్ని మనమే తయారు చేసిన నేరస్తులమవుతామని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

